రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# పూడూర్‌లో పోలీసుల పహారా మధ్య దసరా వేడుకలు

## ఉద్రిక్తతకు దారి తీసిన జెండా వివాదం

**మేడ్చల్, అక్టోబరు 3 ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో విజయ దశమి వేడుకల్లో మరోమారు ఉద్రిక్తతకు దారి తీశాయి. ప్రతి ఏడాది దసరా సందర్భంగా జెండా ఎగురవేయడం, జమ్మి చెట్టు పూజ, రావణ దహన కార్యక్రమం ఆనవాయితీగా జరుగుతుంటే 2019 సంవత్సరం నుండి ఈ కార్యక్రమాలు వివాదాస్పదంగా మారాయి. ఇంతకాలం పటేల్, పట్వారీ కుటుంబం జెండా ఎగురవేస్తుండగా గ్రామ మాజీ సర్పంచ్ బాబు యాదవ్ దీనికి తను సర్పంచ్ పదవిలో ఉన్న సమయంలో అభ్యంతరం తెలిపాడు. పటేల్ పట్వారీ వ్యవస్థను ఎప్పుడో రద్దు చేశారని, ప్రజా ప్రతినిధే జెండా ఎగురవేయాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పటి నుండి ఇరు వర్గాలు వేర్వేరుగా జెండాలను ఎగురవేస్తూ వస్తున్నాయి. గతేడాది మేడ్చల్ ఏసీపీ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ సమక్షంలో ఇరు వర్గాల మధ్య ఒప్పందం కుదిరింది. దాని ప్రకారం ఇకపై ప్రజాప్రతినిధి కాని, అధికారులు కాని జెండా ఎగురవేయాలని నిర్ణహించారు. అయితే గతంలో జెండా ఎగురవేస్తున్న మజ్జిగ కుటుంబం ఈ ఏడాది ఆ ఒప్పందాన్ని పట్టించుకోకుండా మళ్లీ తామే జెండా ఎగురవేస్తామని పట్టుబటడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వివాదం ముదరబోతుందని సమాచారం అందుకున్న పోలీసులను ముందస్తు చర్యలుగా గ్రామంలోని మిగతా 2లో



పూడూర్ గ్రామంలో పోలీసుల బందోబస్తు దృశ్యం



సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన బుయ్యని శ్రీనివాస్‌రెడ్డి

# సమీక్షలు లేకుండానే తిరుగు ప్రయాణం

**కొడంగల్ నేతలను నిరుత్సాహపర్చిన సిఎం పర్యటన**

**రేవంత్‌తో మంతనాల కోసం భారీగా తరలి వచ్చిన కాంగ్రెస్ ప్రముఖులు**

**సొంత సెగ్మెంట్‌లో షెడ్యూల్ రద్దు చేసుకుని సూర్యాపేట పయనం**

**కొడంగల్/వికారాబాద్, అక్టోబరు 3, ప్రభాత వార్త :** కొడంగల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి పర్యటన కార్యకర్తలు, నాయకులను నిరుత్సాహపరిచింది. రెండు రోజుల క్రితం చనిపోయిన మాజీ మంత్రి ఆర్.దామోదర్‌రెడ్డి కుటుంబీకులను కలిసేందుకు ఇక్కడ ఖరారు చేసిన షెడ్యూల్‌ను రద్దు చేసుకుని రేవంత్ సాయంత్రం చాపర్‌లో సూర్యాపేటకు బయలుదేరారు. దీంతో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి సిఎంతో మంతనాలు జరిపేందుకు వీలు కాకపో వడంతో జిల్లా నేతలు తీవ్ర నిరాశ చెందారు. తొలుత సిఎం రేవంత్‌రెడ్డి తన సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం షాద్‌నగర్, పరిగి మీదుగా కారులో కొడంగల్‌లోని తన నివాసానికి చేరుకున్నారు.

**తండోపతండాలుగా తరలి వచ్చిన నేతలు**

రాత్రి నుంచే సిఎం నివాసానికి పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానలు తండోపతండాలుగా వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు టీ.రామ్మోహన్‌రెడ్డి, మిగతా 2లో



సిఎంకు శుభాకాంక్షలు తెలుపుతున్న తాండూర్, పరిగి ఎమ్మెల్యేలు

# అలుగులో ఆడుకుందామని వెళ్లి విగత జీవులై..



మృతురాలు రుక్షిత

**అల్లిఖాన్‌పల్లిలో విషాద ఛాయలు**

**దసరా సెలవులు ముగుస్తుండటంతో చెరువు వద్ద ఆహ్లాదానికి వెళ్లిన 20 మంది బాలికలు**

**ఈత కొడదామని లోపలికి వెళ్లి ఇద్దరు బాలికలు దుర్మరణం**

**దుద్యాల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** నీటి సరదా ఇద్దరు విద్యార్థినుల ప్రాణాల మీదకు తెచ్చింది. చెరువు నీటి అలుగు పారుతుండటంతో సరదాగా నీటిలో ఆడేందుకు వెళ్ళి మృతి ఒడికి వెళ్ళారు. మృత్యువులో సైతం స్నేహం వీడలేదంటూ మృతుల బంధువులు రోధించారు. గ్రామ చెరువు అలుగు పారడంతో అలుగు అందాలు చూడడానికి తోటి స్నేహితులతో కలిసి ఎంతో ఆసక్తితో చెరువుకి వెళ్లారు. అలుగులో సరదాగా కాసేపు ఆడుకుందామ ఒకున్నారు. ఆడుతూ, ఆడుతూ ప్రమాదవశాత్తు చెరువులోకి జారిపడి ఇద్దరు స్నేహితులు ప్రాణాలు కోల్పోయిన సంఘటన వికారాబాద్ జిల్లా దుద్యాల మండల పరిధిలోని అల్లిఖాన్ పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం గ్రామ సమీపంలో ఉన్న చింతల్ చెరువుల ఇటీవల కురిసిన వర్షాలకు జోరుగా అలుగు పారుతుంది. శుక్రవారంతో దసరా సెలవులు ముగుస్తుండడంతో చెరువు ను చూసొద్దామని గ్రామానికి చెందిన 20 మంది బాలికలు సైకిళ్ళపై చెరువు దగ్గరకు వెళ్లారు. అలుగు పరవళ్ల చూస్తూ.. సరదాగా ఆడుకున్నారు. ఊదరి రాములు, లక్ష్మి దంపతుల కూతురు ఉదరి ప్రణతి (13), కొత్తపల్లి పాండు, అరుణ దంపతుల కూతురు కొత్తపల్లి రుక్షిత (12) అలుగు దాటి కొద్ది దూరం వెళ్లి నీటిలో ఈత కొట్టడానికి ప్రయ త్నించారు. అలుగు సమీప దూరంలోనే పెద్ద గుంత ఉందనే విషయం గ్రహించలేకపోవడంతో వారిద్దరూ మునిగిపోయారు. తోటి బాలికలు అంతా ఈ హఠాత్ పరిణామానికి భయంతో కేకలు వేయడంతో సమీపంలో దుస్తులు ఉతుకుతున్న మహిళలు అక్కడికి చేరుకుని చూడగా.. అప్పటికే ఇద్దరు చిన్నారులు మిగతా 2లో



మృతురాలు ప్రణతి (ఫైల్ ఫోటో)



మృతదేహం వద్ద రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**సగానికి పెరిగిన మహిళా కోటా**

# కొంగు బిగిస్తారా?





**రంగారెడ్డి జిల్లాలో లోకల్ వార్‌కు 2,709 మహిళలు**

**50 శాతం మహిళా రిజర్వేషన్‌తోపాటు, అదనంగా కలిసిన బిసి కోటా**

**21 జడ్పిటిసి స్థానాలలో 9 మంది- 21 మండల పరిషత్‌లకు 9..**

**230 మంది ఎంపిటిసిలకు 94 మంది - 271 మంది ఎంపిటిసిలకు 112**

**సర్పంచులు, వార్డు సభ్యులు కలిసి 2,597 మంది**

**గత పాలక వర్గాల్లో మహిళలకు పేరుకే అధికారం**

**సతుల పేరుతో చక్రం తిప్పిన పతులు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబరు 3 ప్రభాతవార్త :** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎన్నడూలేని విధంగా మహిళా అభ్యర్థులే అత్యధికగా చక్రం తిప్పనున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా బిసిలకు 42 శాతం రిజర్వేషన్లతోపాటు మరో 50 శాతం మహిళలకి రిజర్వేషన్లు కల్పించిన సంగతి తెలిసిందే.

రంగారెడ్డి జిల్లాలో ఉన్న 21 జడ్పిటిసి స్థానాలలో ఎక్కుగా మహిళలకే పెద్ద పీట వేశారు. మూడు స్థానాలు ఎస్‌టిలకు కేటాయించగా అందులో ఒకటి మహిళకు దక్కింది. ఇక షెడ్యూల్డ్ కులాలకు నాలుగు స్థానాలు కేటాయించగా అందులో రెండు మహిళా కోటాకు వెళ్లాయి. వెనుకబడిన తరగతులకు తొమ్మిది స్థానాలు కేటాయించగా అందులో నాలుగు మహిళలకు రిజర్వ్ చేశారు.

ఇక జనరల్ కోటలో 5 స్థానాలు ఉండగా అందులో రెండు మహిళలకు రిజర్వ్ చేశారు. మొత్తం 21 జడ్పిటిసి స్థానాల్లో 9 మహిళలకు మహిళలకు దక్కడం గమనార్హం.

ఇక మండల పరిషత్ స్థానాల విషయానికొస్తే మూడు మండలాలు ఎస్‌టిలకు రిజర్వ్ చేయగా అందులో ఒకటి మహిళలకు దక్కింది. ఎస్‌సిలకు కేటాయించిన నాలుగు మండలాల్లో రెండు మహిళలకు, బిసిలకు కేటాయించిన తొమ్మిదింటిలో నాలుగు మహిళలకు, జనరల్ కేటగిరీకి కేటాయించిన 5 స్థానాలలో రెండు మహిళలకు రిజర్వ్ చేశారు. మరోవైపు జిల్లా వ్యాప్తంగా 230 ఎంపిటిసి స్థానాలు ఉండగా.. అందులో 94 మంది మహిళలకు రిజర్వు అయ్యాయి. ఈ ప్రకారం చూస్తే జిల్లా వ్యాప్తంగా ఉన్న జడ్‌పిటిసి, మండల పరిషత్, మండల ప్రదేశిక పరిషత్ స్థానాలు 271 ఉండగా అందులో 112 స్థానాలు మహిళలకు రిజర్వు అయ్యాయి. ఇక జిల్లా వ్యాప్తంగా 526 గ్రామ పంచాయతీలు ఉండగా అందులో 50 స్థానాలు, 4,668 వార్డులకు గాను 50 స్థానాలు మహిళలకు రిజర్వు అయ్యాయి. మొత్తం మీద జిల్లాలో ఈసారి 2,709 మహిళలు ప్రజాప్రనిధులుగా అధికార పగ్గాలు చేపట్టనున్నారు.

**పేరుకే అధికారం..**

ఆకాశంలో సగం .. అన్నింటా సగం..అంటున్నా.. అవకాశాలను అందిపుచ్చుకుని అడుగు ముందుకు వేసినా విమానాలు నడిపినా.. విల్లు ఎక్కుపెట్టినా..రాజ్యాధికారం దక్కించుకున్నా.. అధికారపీఠం ఎక్కినా.. ఇంకా భర్త చాటు భార్యలే అవుతున్నారు. నడిచేది ఆమె అయినా వెనకుండి నడిపించేది ఆయనే అవుతున్నాడు. రిజర్వేషన్లతో అధికారం చేజిక్కించుకున్నా పెత్తనం మాత్రం మగ మహారాజులదే అవుతోంది. స్థానిక, ప్రాదేశిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధించకుకోగలిగినా .. చాలా మంది సర్పంచులు, ఎంపిటిసిలు ఇప్పటికీ వంటింటికే పరిమితమవుతున్నారు. గ్రామాల్లో పర్యటించినా.. సమస్యలపై అధికారుల వద్దకు వెళ్లినా, ఓ ఎమ్మెల్యేనో, ఎంపీనో, మంత్రినో కలిసినా..మహిళా ప్రజా ప్రతినిధుల భర్తలో ... లేక బంధువులో దర్శనమిస్తున్నారు. ప్రజలు వారి బాధలు చెప్పుకోవాలన్నా వారికే చెప్పాలి. పనులు చేయాలన్నా వారే చేయాలి.

ప్రజా ప్రతినిధులుగా గెలిచిన మహిళలు తమ అధికారాలను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారు. గ్రామ, మండల సమావేశాల్లోనూ, ప్రభుత్వ కార్యాలయాల్లో మాత్రం పేరుకు అధికారికంగా కనిపించినా కొంతమంది క్రియాశీలకంగా ఉత్సవ మిగతా 2లో



ధ్వంసమైన శిలాఫలకాన్ని పరిశీలిస్తున్న నేతలు

# పాఠశాల కాంపౌండ్ శిలాఫలకం ధ్వంసం

## లింగారెడ్డి గూడలో ఉద్రిక్తత

**షాద్‌నగర్, అక్టోబరు 3, ప్రభాతవార్త :** ఫరూక్ నగర్ మండలం లింగారెడ్డి గూడ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ శిలాఫలకం గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేయడంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. లింగారెడ్డి గూడ గ్రామంలో 2017-18 సంవత్సరంలో చల్లా మమతా శ్రీకాంత్ రెడ్డి సర్పంచుగా ఉన్న సమ యంలో 3 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పాఠ శాల స్థలాన్ని కబ్జా కాకుండా అక్కడున్న విద్యార్థిని విద్యార్థులు సురక్షితంగా ఉండాలని దాతల సహకారంతో స్కూల్ కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయడం జరిగిందని, ప్రాథమిక ఉన్నత పాఠశాలకు సంబంధించిన కాంపౌండ్ వాల్ నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేయడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో రంగంపల్లి రమేష్ గౌడ్, వట్టెల మల్లేష్ యాదవ్, రంగంపల్లి సురేష్, రంగంపల్లి శ్రీధర్ గౌడ్, షాబాద్ శంకరయ్య పాల్గొన్నారు.

# ఏమిటీ ప్రగతి?

## వికారాబాద్ జిల్లా రోడ్లకు రాజకీయ గ్రహణం

## అద్దంలా నగర ప్రాంత రోడ్లు

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వివక్షకు వ్యతిరేకంగా సుదీర్ఘ ఉద్యమాలు చేపట్టి తెలంగాణ సాధించినా అభివృద్ధిలో ప్రాంతీయ వివక్ష కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. తెలంగాణ ఏర్పడి 11 ఏళ్ల పూర్తయినా ఇంకా వికారాబాద్ జిల్లాలో అనుకున్నంత ప్రగతి చేపట్టలేకపోయారు. ప్రత్యేకంగా రహదారుల పరిస్థితి అధ్వాన్నంగానే ఉండటం వల్ల ప్రజలు అనునిత్యం నరకయాతన పడుతున్నారు. ఇప్పుడు, అప్పుడూ అంటూ 11 ఏళ్ల గడుస్తున్నా రహదారుల అభివృద్ధి కాగితాలకే పరిమితమైందని విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నుంచి మూడు జిల్లాలను విభజించగా రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో రహదారులు మెరుగ్గా ఉన్నాయి. కానీ వికారాబాద్ జిల్లాలో ప్యాచ్ వర్క్‌లు కూడా సరిగ్గా నిర్వహించకపోవడం గమనార్హం. రోడ్లు భవనాలశాఖ పరిధిలో ఉన్న రహదారుల నిర్మాణానికి కనీసం 500 కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందని అంటున్నారు. కొడంగల్ నియోజకవర్గంలో దాదాపు అన్ని మండలాలకు ఆర్‌అండ్‌బి రహదారుల విస్తరణ చేపడుతుండగా వికారాబాద్, పరిగి, తాండూరు నియోజకవర్గాల్లో మాత్రం ఆశించినంత పురోగతి కనిపించడం లేదు. గతంలో అరకొర పనులు చేపట్టి చేతులు దులుపుకొన్న అప్పటి కాంట్రాక్టర్లు ఇటీవల మళ్లీ రంగంలోకి దిగారు. మన్నెగూడ నుంచి వికారాబాద్ వరకు 50 కిలోమీటర్ల రహదారి పనులు ఇంకా ప్రారంభించడం లేదు. ఈ రహదారి విస్తరణ, రీబీటీ పనులు చేపట్టాలంటే కనీసం మిగతా 2లో



జిల్లా సరిహద్దు నుంచి శంకర్‌పల్లి మీదుగా హైదరాబాద్ రోడ్డు దృశ్యం



తాండూరు ప్రాంతంలో ఇంకా పూర్తికాని రోడ్డు

**మూగ వేదన**

# మూడేళ్లుగా మందుల్లేవ్



**లంపీస్కిన్ వ్యాధితో గోవులు విలవిల**

**ఒకదానినుంచి ఇతర పశువులకూ వ్యాప్తి**

**మృత్యువాతకు గువుతున్న దూడలు**

**మేకలకు వాడే గోట్ఫాక్స్ వ్యాక్సినే వినియోగం**

**నట్టల నివారణకూ మందుల సరఫరా నిలిపివేత**

**సీజనల్ వ్యాధుల బారిన గొర్రెలు, మేకలు**



గోవుకు చర్మవాధి సోకిన దృశ్యం

**కనీసం ప్రథమ చికిత్సకు సర్జికల్ స్పిరిట్ కూడా లేదు**

**ప్రైవేటు మార్కెట్‌లో అధిక ధరలకు కొనలేక రైతుల ఆందోళన**

**భర్తీ కాని ఖాళీ పోస్టులు**

**వైద్యుల కొరతతో సకాలంలో అందని చికిత్స**

**రంగారెడ్డి అర్బన్, అక్టోబరు 3, నప్రభాతవార్త :** జిల్లాలోని పశు వైద్యశాలల్లో మందుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. మూగజీవాల నిష్పత్తి మేరకు మందులు సరఫరా చేయండంలేదు. దీంతో అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు క్లినిక్‌లను ఆశ్రయించాల్సి వస్తోంది. ప్రభుత్వం జిల్లాలో నాలుగు ఏరియా వెటర్నరీ, 46 ప్రాథమిక పశు వైద్యశాలలు, ఐదు మొబైల్ క్లినిక్స్ సహా మరో 87 సబ్ సెంటర్లను ఏర్పాటు చేసింది. సాధారణంగా పశువులు, గొర్రెలకు వైరస్, బ్యాక్టీరియా కారణంగా (కౌపాక్స్, నీలినాలుక, గాలికుంటు, క్షయ, ఆంథ్రాక్స్, బ్లాక్ క్వార్టర్ (బ్లాక్ లెగ్), జోన్స్ డిసీజ్, ఫౌల్ టైఫాయిడ్, మాస్టిస్, బ్రూసిల్లోసిస్ (బాంగ్స్ వ్యాధి, ఫుట్ రాట్) వంటి వ్యాధులు వస్తుంటాయి. సీజన్ల వారీగా వచ్చే జబ్బులను ముందే గుర్తించి, వ్యాధి నిరోధక టీకా వేయించాల్సి ఉంటుంది.

నట్టల నివారణ మందును తాగించాల్సి ఉంది. కానీ మూడేళ్లుగా ఏ ఒక్క చోట మందులు నట్టల నివారణ మందు సరఫరా కావడం లేదు. గొర్రెలు, మేకల రైతులే వాటిని సమకూర్చుకోవాల్సి వస్తోంది.

**ఒక్కో చోట సగం మందులతో సరి!**

పశు వైద్యుడు అందుబాటులో ఉన్న పశువైద్యశాలకు రూ.60 వేల విలువ చేసే 69 రకాల మందులు, అదే పూర్తిస్థాయి వైద్యుడు లేని ఒక్కో సబ్ సెంటర్కు రూ.40 వేల విలువ చేసే మందులు ప్రతీ మూడు మాసాలకోసారి సరఫరా చేయాల్సి ఉంది. చివరిసారిగా 2024 సెప్టెంబర్‌లో మందులు సరఫరా చేశారు. దీంతో సబ్‌సెంటర్లకు పంపిణీ చేయాల్సిన మందులను పశువైద్యుడు పని చేస్తున్న చోటే వినియోగిస్తున్నారు. అది కూడా వచ్చిన పశువులకు సగం సగం మందులతోనే సరిపెడుతున్నారు. పెన్సిలిన్, యాంటిబయాటిక్స్, పశువులకు ప్రథమ చికిత్స చేసేందుకు అవసరమైన సర్జికల్ స్పిరిట్ కూడా అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

**తెల్ల జాతి ఆవులకు చర్మవాధులు**

సాధారణంగా పశువుల్లో సీజన్తో సంబంధం లేకుండా లంపీస్కిన్ వ్యాధి (ముద్ద చర్మవ్యాధి) సోకుతుంది. మిగతా 2లో

**స్థానిక అభ్యర్థులకు**

# లగచర్ల సెగ ?

**ఇండస్ట్రియల్ కారిడార్ ప్రభావిత గ్రామాల్లో 5వేల మంది ఓటర్లు**

**దుద్యాల్ జడ్పిటిసి పరిధిలో 8 ఎంపిటిసి స్థానాలు**

**ప్రభుత్వంపై వ్యతిరేకత తమకు లాభిస్తుందని బిఆర్‌ఎస్ ఆశలు**

**ఉద్యోగాల కల్పన కోసమే కారిడార్ ఏర్పాటంటూ కాంగ్రెస్ నేతల హామీలు**

**భూ నిర్వాసితులకు పరిహారంతో పాటు వరాల జల్లు**

**దుద్యాల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లగచర్ల, హకీంపేట్, పోలేపల్లి, రోటిబండ తండా, పులిచెర్లకుంట తండాలలో గత సంవత్సరం ఫార్మా విలేజ్ ఏర్పాటు కోసం భూసేకరణకు ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తదనంతరం రైతుల నిరసనలు, ధర్నాలు, రాస్తారోకోలతో పాటు గత సంవత్సరం నవంబర్ 11న లగచర్లలో అధికారుల ు అడ్డగించడం, అధికారులపై దాడి తర్వాత ప్రభుత్వం నోటిఫికేషన్ విరమించింది. తదనంతరం మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం, ఇప్పటివరకు సుమారు 80 శాతం వరకు భూ సేకరణ పూర్తి కావడం చక చక జరిగిపోయాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాంతంలోని రైతులు, ప్రజలు ఏం చేయ ఒన్నారు. అధికార పార్టీని ఆదరిస్తారా..?! ప్రతిపక్షానికి పట్టం కడతారా..?! అనే చర్చ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతుంది. ఫార్మా విలేజ్ ఏర్పాటు ద్వారా కలుషితం అవుతుందని కాబట్టి ప్రభుత్వాన్ని ఒప్పించి కొడంగల్ ప్రాంతం అభివృద్ధి కొరకు, ఉద్యోగాల కల్పన కొరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు భూ నిర్వాసితులకు మంచి పరిహారంతో పాటు ఉద్యోగాలు, ప్లాట్లు అందిస్తున్నామని తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి ఆదరణ ఉంటుందని నమ్మకంతో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. ఇండస్ట్రియల్ క్యారీడార్ వల్ల భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉన్నారని, సరైన పరిహారం అందలేదనే ఆలోచనతో ఉన్నారని కచ్చితంగా అధికార పార్టీకి బుద్ధి చెప్తారని జెడ్పిటిసి పీఠం మనదే అని ఆలోచనతో ప్రతిపక్ష బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు మిగతా 2లో



ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

## చదువుకోవడానికి స్టడీ హాల్ ఒక మంచి అవకాశం

### ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టడానికి, ఒత్తిడి తగ్గించుకోవడానికి, తమ అధ్యయనాలను మెరుగుపరుచుకోవడానికి స్టడీ హాల్‌ని ఉపయోగించుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో రవీందర్ రెడ్డి నూతనంగా ఏర్పాటుచేసిన ఎస్విఆర్‌స్టడీ హాల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్టిసి కాలనీ మాజీ కౌన్సిలర్ బీఎస్ సుధీర్, మాజీ కౌన్సిలర్లు రేటికల్ నందీశ్వర్, ఈశ్వర్ రాజు, వెంకట్రాం రెడ్డి, కానుగు అనంతయ్య, బచ్చలి నరసింహ, మానస యాదగిరి నాయకులు సుమదిర్ బబ్లు, బంక్ శ్రీనివాస్ రెడ్డి, నిజాం, నరేష్, మల్లేష్, సంతోష్ యాదవ్, రఘు, అజ్జు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తల్లి మృతి దిగ్భ్రాంతి కరం

### ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** మాజీ మంత్రివర్యులు జడ్చెర్ల మాజీ శాసన సభ్యులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి తల్లి చర్లకోల లక్ష్మమ్మ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆవంచలోని వారి నివాసంలో లక్ష్మమ్మ గారి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి. మాజీ మంత్రి లక్ష్మారెడ్డి తల్లి అకాల మరణంపట్ల ప్రగాఢసానుభూతి తెలిపారు.



లక్ష్మారెడ్డి మాతృమూర్తి పార్థివ దేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ

## నిరుపేద వృద్ధురాలికి ఇల్లు కట్టి ంచిన మాజీ కౌన్సిలర్ రాజేందర్‌రెడ్డి

### ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే



నిరుపేద వృద్ధురాలికి ఇల్లు కట్టించిన మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** గూడు లేక ఇబ్బందులు పడుతున్న నిరుపేద అనాథ వృద్ధురాలికి సొంత ఇంటిని కట్టి ఇచ్చి తన ఔదార్యాన్ని చాటాడు మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి. పురపాలిక పరిధిలోని చట్టం పరిధిలో ఉంటున్న వృద్ధురాలు కొత్త నా సొంత ఇంటి తో ఇల్లు కట్టి ఇచ్చాడు. ఈ ఇంటిని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రారంభించడంతోపాటు దసరా పండుగ చేసుకోమని చెబుతూ వృద్ధురాలికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మానవతా దృక్పథంతో నగదు బహుమతి అందించారు. అనంతరం మాట్లాడుతూ మాజీ కౌన్సిలర్ రాజేందర్ రెడ్డి ఇలాంటి ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ప్రభుత్వం కూడా ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇంటిని నిర్మించి ఇస్తుందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేక అవస్థలు పడుతున్న వృద్ధురాలు చూసి తన వంతు సహకారాన్ని అందించానని వెల్లడించారు. కార్యక్రమంలో నేతలు అగునూరు విశ్వం తదితరులు పాల్గొన్నారు.

## డీకే అరుణమ్మకు విజయదశమి శుభాకాంక్షలు



విజయదశమి శుభాకాంక్షలు తెలుపుతున్న పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** విజయదశమి పండుగ సందర్భంగా మహబూబ్ నగర్ ఎంపీ శ్రీమతి డికె అరుణమ్మకి హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లో వారి స్వగృహంలో విజయ దశమి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి సీనియర్ నాయ కులు పాల మూరు విష్ణువర్ధన్ రెడ్డితోపాటు బిజెపి నాయకులు ఇష్టాతి శ్రీనివాస్, విజయభాస్కర్ పసుల నరసింహా యాదవ్, శివారెడ్డి, లక్ష్మీకాంత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, మిద్దె గణేష్, బోయ శంకర్, కుమ్మరి మహేష్, అనిల్ కుమార్ గౌడ్, రంగన్న గౌడ్ కుడుముల బాల రాజ్, తిరుపతి, రాజునాయక్, తదితరులు ఉన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న మల్లేష్ యాదవ్

## క్రీడా రంగాలలో యువత రాణించాలి

### కాంగ్రెస్ యువ నాయకుడు అన్నె మోని మల్లేష్ యాదవ్

**కేశంపేట అక్టోబర్ 3 ప్రభాతవార్త :** నేటి యువత క్రీడారంగంలో రాణించి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలవాలని కాంగ్రెస్ యువ నాయకుడు అన్నె మోని మల్లేష్ యాదవ్ అన్నారు. కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలో దసరా పండగ సందర్భంగా యువతకు కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యువ నాయకుడు అనేమోని మల్లేష్ యాదవ్ కబడ్డీ క్రీడా పోటీలను నిర్వహించారు. కబడ్డీ పోటీలలో ప్రతిభా కనబరిచి గెలుపొందిన మొదటి విజేత ప్రవీణ్ కుమార్ జట్టుకు 8000 వేల రూపాయలను గ్రామానికి చెందిన యువ నాయకుడు అన్నె మోని మల్లేష్ యాదవ్ అందజేశారు. 5000 వేల రూపాయలను అల్లో శ్రీధర్ రెడ్డి, రెండవ బహుమతి అన్నె మోని సాయి కృష్ణ 3000 వేల రూపాయలను గెలుపొందిన క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ టోర్నమెంట్ టీం లీడర్ ఇలియాస్, ఆలుగడ్డ మల్లేష్, సాయి కృష్ణ, సంపత్, రాజు, నరేష్, వినోద్, రఘు, రమేష్, అనిల్, యాదవ్ శేఖర్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీల్లో వీధిదీపాల ఏర్పాటు



వీధి దీపాలు ఏర్పాటు చేసిన దృశ్యం



వీధి దీపాలు ప్రారంభిస్తున్న రమేష్,తదితరులు

### సొంత నిధులతో వీధి దీపాలు ఏర్పాటు చేయించిన పల్లె బ్రదర్స్ -హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు

**కేశంపేట, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో వీధి దీపాలు లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను చూసి చెల్లించిన పల్లె బ్రదర్స్ తమ సొంత నిధులతో గ్రామంలోని ముఖ్య కూడలి అయిన గాంధీ స్టాచ్, అంబేద్కర్ స్టాచ్ లలో ఎల్ఈడి లైట్స్ ను వేయించారు. పుట్టి పెరిగిన గ్రామానికి తమ సొంత నిధులతో వీధి దీపాలను ఏర్పాటు చేయించిన పల్లె బ్రదర్స్ లను గ్రామస్తులు అభినందించారు.

### పోమల్ పల్లి గ్రామ పంచాయతీలో ...

**కేశంపేట అక్టోబర్ 2 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని పోమాలపల్లి గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని గ్రామస్తులు గ్రామంలో మాజీ డిప్యూటీ సర్పంచ్ రమేష్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఆయన గ్రామంలోని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా ఉండేందుకు గ్రామంలో ఉన్న 8 వార్డులలో విద్యుత్ స్థంబాలకు విద్యుత్ దీపాలు అమర్చి ప్రజలకు ఇబ్బందులకు కలుగకుండా వీధిదీపాలను ఏర్పాటు చేయించామని రమేష్ తెలిపారు. గ్రామంలోని వీధి దీపాలకు సరిపడాలైట్లను గురువారం గ్రామ పంచాయతీ కార్యదర్శి ధనుంజయకు అందజేసినట్లు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాజా మాజీ సర్పంచ్ నిదురం కృష్ణయ్యయాదవ్, గ్రామస్థులు నిదురం చెన్నయ్య, తిరుమలయ్య, పబ్బె నరేందర్, బావండ్ల రమేష్, లైన్ మెన్ వెంకటయ్య, శివ, పబ్బె వెంకటయ్య ,పబ్బె యాదయ్య ,మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేస్తున్న మాజీ సర్పంచ్

## దసరా పండుగ కానుకగా పారిశుధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ

**కేశంపేట అక్టోబర్ 2 ప్రభాతవార్త :** కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో పారిశుధ్య కార్మికులు చేస్తున్న సేవలకు దసరా పండగ సందర్భంగా కొత్తపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ లు పారిశుధ్య కార్మికులకు గురువారం నూతన దుస్తులు అందజేశారు. గత 8సంవత్సరాలనుండి దసరా పండగకు నూతన వస్త్రాలు ఇస్తున్నందుకు గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు జగన్ రెడ్డి, కృష్ణ, గ్రామ కమిటీ అధ్యక్షులు గణేష్ గౌడ్, నాయకులు కుంటి లక్ష్మయ్య, కామ్లెకార్ విజయ్ కుమార్, మల్లి రామయ్య, గోపాల్, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**వికారాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ డీఎస్సీ 2008 సెకండ్ గ్రేడ్ టీచర్స్ తపస్ జిల్లా అధ్యక్షులు అంజిరెడ్డికి శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెళ్ళి తమ సమస్య పరిష్కరించాలని వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ 2008 సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయుల సంఘం జిల్లా ప్రతినిధులు యన్.వెంకట్ రాములు, భూపతి వెంకటాన్న తదితరులు ఉన్నారు.



వినతిపత్రం ఇస్తున్న 2008 డీఎస్సీ సెకండ్ గ్రేడ్ టీచర్స్ సంఘం సభ్యులు

## టిపిసిసి అధ్యక్షున్ని కలిసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**శామీర్‌పేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను దసరా పండుగ సందర్భంగ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి.మహిపాల్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ ఎ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.వేణుగోపాల్‌రెడ మర్యాదపూర్వకంగా ఆయనను కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం శామీర్‌పేట మండలంలోని దేవరాయంజాల్, తుర్కపల్లి గ్రామాల నుంచి వారు టిపిసిసి అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ నివాసంకు వారు వెళ్లి దసరాపండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన పి.మహిపాల్‌రెడ్డి, జి.వేణుగోపాల్‌రెడ్డి

## ఉప్పల ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం..

**తలకొండపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండలపరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన చౌటి సాలమ్మ( 60), శుక్రవారం మృతి చెందడం జరిగిందిఈ విషయం పడకల్ నాయకుల ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకొని మృతువు కుటుంబానికి 3000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ నాయకులు అతేన్న పాండు, రాములు, రాములు చౌటి అంజయ్య బండారి శ్రీను చౌటి విజయకుమార్ చౌటి లక్ష్మయ్య చౌటి రవి చౌటి రమేష్ కోడుగంటి రమేష్ చెన్న కృష్ణయ్య పెంటయ్య బత్తుల లక్ష్మయ్య ఐలేష్ జంగయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న నేతలు



రవీందర్ రెడ్డి

## జాతీయ సమీక్షకు ఆచారి రవీంద్రుడు ఆహ్వానితుడు..

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో ఓ అంశంపై సమీక్ష నిర్వహించాలంటే మేధావులు కావాలి.. ఆచార్యులు ముందుకు రావాలి.. అలాంటి ఓ అరుదైన అవకాశం షాద్ నగర్ అర్థశాస్త్ర అధ్యాపకుడు రవీందర్ రెడ్డిని వరించింది. తమిళనాడు రాష్ట్ర సెంట్రల్ యూనివర్సిటీలో ఐసిఎస్.ఎస్.ఆర్ (ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్) స్కాలర్షిప్ తో ఈ నెల 9, 10 తేదీల్లో చెన్నైలో సెంట్రల్ యూనివర్సిటీలో జరిగే జాతీయ కాన్ఫరెన్స్ కు ఆయనకు అవకాశం అందింది.



ఎంపీ ఈటలకు దసరా శుభాకాంక్షలు

## మేడ్చల్‌లో నీటి సమస్యను పరిష్కరించాలని ఎంపీ ఈటలకువినతి

**మేడ్చల్, అక్టోబర్ 3. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపల్ బీజేపీ నాయకులు మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్‌కు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజా హరినాథ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం ఎంపీ నివాసానికి తరలివెళ్లి ఆయనను శాలువాతో సత్కరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అదే విదంగా మేడ్చల్ పట్టణంలో త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎంపీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మేడ్చల్ పట్టణంలోని వాటర్ సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి ఉంటుందని తెలియజేసి అప్పటికప్పుడే అధికారులతో మాటాడి సమస్యను పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ మాజీ అధ్యక్షుడు విక్రంరెడినడ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మేడ్చల్ మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు ప్రేమ్ దాస్, వంశీ విజయ్, మాజీ కౌన్సిలర్ మల్లికార్జున్ ముదిరాజ్, నాయకులు శ్రీకాం త్, అర్జున్, పుష్పారెడ్డి, అనిత, వెంకటేష్, బాబు రాజు పాల్గొన్నారు.


3ఎండిసి03: మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతి పత్రం



రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

### యూత్ కరేజ్ సయ్యద్ అబ్దుల్లా

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** దేశ స్వాతంత్రానికి తన వంతు కృషి చేసి అహింసా మార్గాన్ని శిరసా వహించి సత్యమేవ జయతే అంటూ స్వాతంత్రం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ ఆశయాలే తమకు శిరోధార్యం అని షాద్ నగర్ యూత్ కరేజ్ నాయకులు సయ్యద్ అబ్దుల్లా ఆదిల్ ఆఫీసర్ పవన్ తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ వాటర్ బాటిల్స్ ను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సయ్యద్ సాదిక్ మాట్లాడుతూ.. తమలాంటి చిన్నారులు సామాజిక సేవ చేయాలనే తపనకు గాంధీజీ ఆశయాలే తమకు శిరోధార్యం అని ఆయన అన్నారు. చిన్ననాటి నుండే సామాజిక సేవల పట్ల స్పందిస్తే సమాజంలో ప్రతి ఒక్కరు సామాజిక సేవలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తారని సూచించారు. యూత్ కరేజ్ తరఫున స్నేహితులు కలిసి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి తమ వంతు చిన్న సహాయాన్ని చేసినట్లు సయ్యద్ అబ్దుల్లా తెలిపారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి

## మహాత్మాగాంధీ ఆశయ సాధనకు కృషిచేయాలి

..ఇచ్చిన మాట నిలబెట్టుకున్న జితేందర్‌రెడ్డి

...గాంధి విగ్రహం ఏర్పాటు చేయడం అభినందనీయం

..ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 3, ప్రభాతవార్త:** మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకొని తాండూరు మార్కెట్ కమిటి మాజీ వైస్‌చైర్మెన్ జితేందర్‌రెడ్డి పెద్దేముల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం జితేందర్‌రెడ్డి గాంధి విగ్రహన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సమాజ సేవలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలనే పిలుపుకు జితేందర్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారని అన్నారు. సమాజఅభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ కంకణ బద్దులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ అడుగు జాడలలో ప్రతిఒక్కరు నడవవలసిన అవసరం ఎంతైనాఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధానకార్యదర్శి ధారాసింగ్, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ అంజయ్య, వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి, డిఎల్‌డిప మాజీ చైర్మెన్ పి.నారాయన్‌రెడ్డి, టీపీపీసీ మైనార్టీకన్వీనర్ యండి.రియాజ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ఉపాద్యాక్షులు ఎల్లారెడ్డి, మండలపార్టీ అధ్యక్షులు కొండపురం గోపాల్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీన్‌కుమార్ గుప్తా, సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్‌కుమార్, రుద్రారం మహి పాల్‌రెడ్డి, శోభారాణి, ఉప్పరి మల్లేశం, విద్యాసాగర్, కోహీర్ రవి, జనగాం విజయ కుమార్, చిట్టెపు రాఘవేందర్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, సుమిత్ర రాథోడ్, కందనెల్లి కిరణ్, డివైనర్సిములు, ఆనందచారీ, బుద్ధారం వెంకటయ్య, గోపాలకృష్ణ, రాము నాయక్, బాబుసింగ్, శివరాం, లక్ష్మన్ నాయక్, పెంటప్ప, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలే శిరోధార్యం



మహ్మాగాంధీ జయంతి జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

### చౌదరిగూడలో ...

**జిల్లేడు చౌదరిగూడెం,అక్టోబరు ,03 (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో గురువారం మహాత్మగాంధీ జయంతిని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాళలు వేసి నివాళులర్పించారు. గాంధీ దేశానికి చేసిన సేవలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్ కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరు నడవాలని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు శాంతి మార్గంలో నడవాలని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ మాజి వైస్ చైర్మన్ వెంకటేష్, అక్రమ్ ఎండి జాంగీర్, శివరాజ్, శ్రీను, ఆటో జబ్బార్, జాని, మోతిలాల్ ఉన్నారు.

### మేడ్చల్‌లో...

**మేడ్చల్, అక్టోబర్ 3. ప్రభాతవార్త :** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధి పూడూర్ గ్రా మంలో గ్రామ నాయకులు దసరా జెండా ఆవిష్కరణ వివాదానికి పరిమితమై గాంధీ జయంతిని విస్మరించగా ఆయనకు పోలీసులు నివాళులర్పించారు. గురువారం ఉదయం 11.30 గంటలు అయినా గ్రామ నాయకులు గాంధీ విగ్రహం వైపు కన్నెత్తి చూడకపోవడంతో గ్రామంలో దసరా బందోబస్తు పరి శీలనకు వచ్చిన మేడ్చల్ సీఐ సత్యనారాయణ, జర్నలిస్ట్ లక్ష్మణ్ యాదవ్, ఎస్ఐతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పలువురు నాయకులుగాంధీ విగ్రహానికి నివాళులర్పించారు.



పూలమాల సమర్పిస్తున్న మేడ్చల్ సీఐ సత్యనారాయణ



నివాళులు అర్పించిన డిఆర్ఓ హరిప్రియ, ఎఒ రాంమోహన్,అధికారులు,సిబ్బంది

### జాతిపితకి నివాళులు అర్పించిన రెవెన్యూ అధికారి హరిప్రియ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 3, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి మేడ్చల్ జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ పూలమాల వేసి నివాళులు అర్పించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జాతి పిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఆమెతో పాటు పలువురు అధికారులు పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ హరిప్రియ మాట్లాడుతూ అహింస శాంతి మార్గం ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిన మహాత్ముడు గాంధీజీ అని అన్నారు. ఆమెతో పాటు జిల్లా కలెక్టరేట్ ఎఒ రాంమోహన్, పంచాయతీరాజ్ ఎఇఇ నిషారెడ్డి, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దేవరయాంజాల్‌లో ...

**శామీర్‌పేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:** దేవరయాంజాల్‌లో మహాత్మాగాంధీ



జయంతి సందర్భంగ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాన్ని మున్సిపల్, వికాసమండలి వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానికులు దుర్గం శ్రీరాములు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పలువురు గాంధీజీ జీవితం, దేశానికి అందించిన సేవలు, త్యాగాలు ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్‌రెడ్డి, మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్, రామాలయం మాజీ ధర్మకర్త పి.నర్సింహ్మారెడ్డి, బిజెపి నాయకులు ఆర్.నాగరాజుగౌడ్, న్యాయవాది వెంకటేశ్‌గౌడ్, మున్సిపల్ వార్డు ఆఫీసర్ మహేందర్, జవాన్లు భార్గవి, సత్యనారాయణ, వికాస మండలి సభ్యులు దుర్గం శ్రీనివాస్‌గౌడ్, ఉప్పల ప్రవీణ్, పి.శ్రీనివాస్‌గౌడ్, ఆర్.నిశాంత్, ఎం.శ్రీపాల్‌గౌడ్, డి.కిషన్, బి.వాసు, టి.అరుణ్, పలువురు నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### తలకొండపల్లిలో...

**తలకొండపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర ఉద్యమంలో శాంతియుతంగా పోరాడి స్వాతంత్రం తీసుకొచ్చిన మహోన్నతమైన వ్యక్తులు మహాత్మా గాంధీ, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి యాదయ్య స్థానిక నాయకులు బొల్ల యాదగిరి, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాజలింగం, ఉపన మోనిశంకర్, శ్రీను, పర్వతాలు, శివ, ప్రవీణ్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.





అమ్మవారి చీరల వేలంలో పాల్గొన్న గ్రామస్తులు

## మధురాపురమా మజాకా..!

**దుర్గామాత నవరాత్రుల చీరల వేలంలో రికార్డు**

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** ఇటీవలే గణేష్ నవరాత్రులలో లడ్డూ వేలం పాటలో నియోజకవర్గంలోని అత్యధికంగా 12 లక్షలు వెచ్చించి లడ్డును కైవసం చేసుకుని ఆల్ టైం రికార్డ్ సృష్టించగా, తాజాగా దుర్గా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరోసారి తమ రికార్డును తామే అధిగమించిన గ్రామంగా మధురాపురానికి కీర్తి ప్రతిష్టలు వస్తున్నాయి. నవరాత్రులను పురస్కరించుకొని 11 రోజులపాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టిన మధురాపురం గ్రామంలో నిర్వహణ కమిటీ చేపట్టిన నిమజ్జనం సందర్భంగా శుక్రవారం దుర్గామాత చీరలను వేలంపాట ద్వారా పలువురు భక్తులు పోటీపడి మరి కొనుగోలు చేశారు. 11 చీరలకు మొత్తం రూపాయలు: 13,55,149 లక్షల రూపాయలు రావడంతో అందరూ ఆశ్చర్యపోయారు. వినాయక చవితికి సంబంధించి జరిగిన నవరాత్రుల సందర్భంగా లడ్డువేలం పాటలో 12 లక్షలకు కొనుగోలు చేయగా ఇప్పుడు దుర్గామాత చీరలు సైతం 13 లక్షలు పలకడం విశేషం. దీంతో మధురాపురం గ్రామం ఆల్ టైం రికార్డులు సొంతం చేసుకున్నట్లయింది. ఇక గ్రామంలో అమ్మవారి నిమజ్జనం సందర్భంగా పెద్ద ఎత్తున వేడుకలు ఏర్పాటు చేశారు. భజన కీర్తనలు మహిళల నృత్యాలు, కోలాటాలతో కోలాహలం నెలకొంది. భక్తి పరవశంతో గ్రామం మార్మోగింది. మధురాపురం హనుమాన్ దేవాలయం ఆవరణలో దుర్గామాత నవరాత్రుల పూజలందుకున్న అమ్మవారి చీరలను భక్తులు వేలం పాటలో దక్కించుకొని గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో నిమజ్జన శోభాయాత్రలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. బొమ్మ అనిత బిక్షపతి గౌడ్ రూ. 1,01,116 చీరను కైవసం చేసుకోగా, లక్నాపురం ఇందిరా రాంరెడ్డి రూ.1,01,116, పినమని లిఖిత శ్రీనివాస్ రూ.1,61,116, పంది భారతమ్మ పద్మారెడ్డి రూ.1,41,116 ,లక్నాపురం రామేశ్వరమ్మ దామోదర్ రెడ్డి రూ.1,31,116,మల్కయ్య గారి పావని వెంకటరెడ్డి (ఆర్ ఐ) రూ. 1,11,111,లక్నాపురం వసంత బుచ్చిరెడ్డి రూ.9,99,99, లక్నాపురం శ్రావణి వెంకటరెడ్డి (రిత్విక్, శ్రీనిత్ రెడ్డి) రూ. 2,01,116, బొమ్ము లక్ష్మమ్మ నర్సింలు గౌడ్ (పెద్ద) రూ.1,21,116, కేతా వత్ కవిత జైహింద్ రూ.75,116, లక్నాపురం అనసూయమ్మ (అశ్విని హరీశ్వర్ రెడ్డి) రూ.1,11,111, మొత్తం రూపాయలు: 13,55,149 అమ్మవారి చీరల ద్వారా సమకూరినట్టు తెలిపారు.

## దుర్మార్గంపై ధర్మం గెలిచింది

**షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు**



రావణ దహనం వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** దుర్మార్గం పై ధర్మం గెలిచిన రోజే విజయదశమి అని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్యాత్మిక ధోరణితో వివరించారు. క్రిస్టియన్ కాలనీలో వీర సావర్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా ఈ రోజు రావణ దహనం ముఖ్య అతిధిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు కార్యక్రమంలో పాల్గొన్నారు. మున్సిపల్ మాజీకో ఆప్షన్ సభ్యులు ఒగ్గు కిషోర్ తదితరకాలనీ ప్రముఖులు హాజరైన కార్యక్రమంలో రావణ దహనం ప్రాముఖ్యత గురించి భక్తులకు ఆయన వివరించారు. అనంతరం రావణ సుర బొమ్మను లాంఛనంగా బక్కని నరసింహులు దాహనం చేశారు.

## ప్రతి ఒక్కరూ ధర్మంగా నడుచుకోవాలి

**విజయదశమి వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**జానంపేట శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో దసరా వేడుకలు**

**జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు**

**పెద్ద ఎత్తున హాజరైన ప్రముఖులు, పట్టణ పెద్దలు తదితర ప్రజలు**



వెంకటేశ్వర స్వామి ఆలయంవద్ద దసరా వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాత వార్త :** ప్రతి ఒక్కరూ నీతి, న్యాయంగా, ధర్మబద్ధంగా నడుచుకోవాలని సాటి మనిషిని మనిషిలా చూడాలని, కొందరు అధికారం చేతికి వచ్చాక ప్రజల ముందు ఒకటి మాట్లాడుతున్నారని ఆతర్వాత మరొకటి చేస్తున్నారని చెప్పేవి ఒకటని చేసేటివి మరొకటనీ అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. దసరా పండుగ సందర్భంగా షాద్ నగర్ పట్టణంలోని ఫరూఖ్ నగర్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జమ్మి చెట్టు వద్ద గ్రామ పెద్దలు పుర ప్రముఖులు బత్తుల

# ఘనంగా దసరా వేడుకలు..

## శోభాయాత్రతో ఉత్సవాల ముగింపు

ఆధ్వర్యంలో జరిగిన విజయదశమి వేడుకల్లో ప్ర త్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్, వి హెచ్ పి నాయకుడు బండారి రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, నరేందర్,బిజెపి నేత అందే బాబయ్య, నేతలు చెంది తిరుపతిరెడ్డి, అగ్గనూర్ బ్సన్వ,రాచ్చయ్య, మల్లికార్జునప్ప, దిలీప్, మంగ మధు, లింగారెడ్డి గూడ అశోక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయదశమి వేడుకలను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ ప్రజలకు సందేశం అందించారు. ఎమ్మెల్యే శంకర్ ఓవైపు ఆధ్యాత్మిక ధోరణితో మాట్లాడుతూనే మరోవైపు రాజకీయాల్లో ప్రజా ప్రతినిధులు వ్యవహరిస్తున్న శైలి గురించి నిర్మొహమాటంగా నిలదీశారు. ఎంతోమంది ఎమ్మెల్యేలు ఇతర హోదాలో పనిచేస్తారని కానీ చాలామంది ధర్మం తప్పుతున్నారని తమ సొంత భోగభాగ్యాల కోసం తప్పులు చేస్తుంటా రని కుటుంబ స్వార్థం కోసం వ్యవహరిస్తుంటారని విజయదశమి వేడుకల్లో పేర్కొనడం గమనార్హం. షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా విజయదశమి వేడుకలు అంబరాన్నంటాయి. గ్రామాల్లో, పట్టణాల్లో ప్రజలు ఆనందోత్సవాల నడుమ దసరా వేడుకలు చేసుకున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ అలంకారాలలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయదశమి రోజు శమీ పూజ, ఆయుధ పూజ, వాహనాలకు పూజలు చేసుకున్నారు. ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చిపుచ్చుకుంటూ ఆత్మీయ ఆలింగానాలు చేసుకుని శుభాకాంక్షలు తెలుయజేసుకున్నారు. పలు ప్రాంతాల్లో రావణాసురుని దహన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు.



ఆలయంలో షమీ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు

## అలనాటి జ్ఞాపకం.. అరుదైన సంతకం..

**ఆనాటి రోజులు గుర్తుకొస్తున్నాయి..**

**షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు**

**ఇదే రోజున 2012లో పాదయాత్ర ప్రారంభించిన చంద్రబాబు**

**తెలంగాణలోని ఐజాలో దసరా వేడుకలు**

**షమీ పూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు**

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** ఏ రంగంలోనైనా కొన్ని జ్ఞాపకాలు మరపురావు.. హృదయంలో నుంచి మాసిపోవు.. అలాంటి ఒక అరుదైన జ్ఞాపకాన్ని గుర్తు చేసుకున్నారు టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు, షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు. 13 సంవత్సరాల కింద 2012లో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టిడిపి అగ్ర నేత నారా చంద్రబాబు నాయుడు అనంతపూర్ జిల్లా హిందూపూర్‌లో పాదయాత్రను ప్రారంభించారు. సరిగ్గా ఆ ఏడాది 22వ తేదీన తెలంగాణలోని ఐజ ప్రాంతానికి చేరుకున్నాడు. అక్కడే బస చేసి 24వ తేదీన అక్కడి స్వయంభూ తిమ్మప్ప ఆలయం వద్ద జరిగిన దసరా వేడుకల్లో, శమీ పూజలో పాల్గొన్నారు. పార్టీ అప్పటి జాతీయ ప్రధాన కార్యదర్శి , యువనేత లోకేష్ కూడా పాల్గొన్నారు. అయితే ఈరోజు చంద్రబాబు నాయుడు పాదయాత్ర మొదలు పెట్టిన గాంధీ జయంతి, ఆయన తెలంగాణలో అడుగుపెట్టిన దసరా పండుగ ఒకేరోజు రావడం చాలా అరుదైన క్షణమని మాజీ ఎమ్మెల్యే బక్కని నంసింహులు అభిప్రాయపడ్డారు. అందుకే స్వయంగా అక్కడికి వెళ్లి షమీ పూజలో పాల్గొన్నారు. ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు చంద్రబాబు నాయుడు రూ. 35 లక్షలు అభివృద్ధి నిధులు స్థానికుల విజ్ఞప్తి మేరకు టిటిడి నుండి ఇచ్చినట్లు తెలిపారు. గత 13 సంవత్సరాలుగా ప్రతి ఏడాది మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు శమీ పూజలో ఇక్కడ పాల్గొంటున్నారు. గురువారం జరిగిన షమీ పూజలో నేతలు సుధాకర్ గౌడ్, రామచంద్రారెడ్డి, గోవిందు, గద్వాల ఇంచార్జి గంజిపేట రాములు పాల్గొన్నారు.

## పోచారంలో ఘనంగా దసరా పండుగ వేడుకలు

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 3, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్‌లో గురువారం దసరా పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ అయ్యప్ప స్వామి ఆలయం వద్ద కాషాయ పతాకం ఏగురవేసి జమ్మిచెట్టుకు పూజ చేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. గ్రామస్తులతో కలిసి అలయ్ బలయ్ జమ్మి ఆకు పంచుకుంటూ దసరా పండుగ శుభాకాంక్షాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జితేందర్ నాయక్, బి. జంగయ్య యాదవ్, ఎ. వెంకటేశ్ గౌడ్, నల్లవెల్లి శివాజీ ముదిరాజ్, బాలగోని శ్రీనివాస్ గౌడ్, ఎం. కృష్ణ గౌడ్, కాసుల శంకర్ గౌడ్, రాధారపు శ్రీశైలం, బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లేడు చౌదరిగూడెంలో...

**జిల్లేడు చౌదరిగూడెం,అక్టోబరు ,03 (ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలో గురువారం దసరా పండుగను ఘనంగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాలలో ప్రజలు భక్తి శ్రద్దలతో పండుగను జరుపుకున్నారు. సాయంత్రం భజనలు చేసుకుంటూ ఊరేగింపుగా వెళ్ళి జమ్మిచెట్టుకు పూజలు చేశారు. ఆయా గ్రామాలలో పురోహితులు, గ్రామపెద్దలు దసరా పండుగ విశిష్టతను తెలిపారు. పండుగ ప్రాధాన్యతను యువతరానికి వివరించారు. అనంతరం గ్రామాలలోని దేవాలయాల వద్దకు చేరుకుని జమ్మి ఆకును పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

### కొందుర్గులో....

**కొందుర్గులో....**దసరా పండుగ సంబరాలను భక్తి, శ్రద్ధలతో , అందిస్తవాల మధ్య కొందుర్గ మండల ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. గురువారం నాడు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలోని దేవాలయాలకు పచ్చని తోరణాలు కట్టి, రంగు రంగుల విద్యుత్ ద్వీపాలతో అలంకరించారు. ఉదయం నుండి దేవాలయాలకు వెళ్లి పూజలు చేశారు. వాహనదారులు తమ తమ వాహనాలను ముస్తాబు చేసి పూజలు చేయించుకున్నారు. సాయంత్రం నూతన వస్త్రాలను ధరించి ప్రజలు మేళతాళలతో గ్రామ శివారులో గల జమ్మివృక్షం వద్దకు వెళ్లి శమీపూజ నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు జమ్మి ఇచ్చి దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు. ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్ సంఘం నేతలు

**మండల కేంద్రంలోని సంఘం భవనంలో ..**

**ముదిరాజ్ సంఘం నేతల అలయ్, బలయ్‌షాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త** :విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ముదిరాజ్ సంఘం నేతలు మండల కేంద్రంలోని సంఘం భవనంలో అలయ్, బలయ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భారతీయ కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన పాల్మాకుల జంగయ్యను శాలువాలు పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లింగం, మాసయ్య, వెంకటయ్య, బాలరాజు, సి వెంకటయ్య, సుభాష్, నర్సింలు, వెంకటేష్, విజయ్ కుమార్, గౌరీశ్వర్, శ్రీనివాస్, గోపాల్, వీరేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

### ఉద్దెమర్రిలో అమ్మవారి ఊరేగింపు

**శామీర్‌పేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:** ఉద్దెమర్రిలో శ్రీదుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తరువాత అమ్మవారిని నిమజ్జనం కోసం ఊరేగింపును పోతరాజుల విన్యాసాలతో



అమ్మవారి విగ్రహంను ఊరేగింపును పోతరాజులతో నిర్వహించిన దృశ్యం

ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని ఉద్దెమర్రిలో శ్రీదుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత పోతరాజుల విన్యాసాలతో అమ్మవారి ఊరేగింపు నిర్వహించటం, పోతరాజుల విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. దేవిశరన్నవ రాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రతి రోజు నిర్వహించారు. ఉద్దెమర్రిలోని శివాలయం వద్ద అమ్మవారి విగ్రహంను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపు కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### అన్నదానం మహాదానం..

**శంకర్‌పల్లి, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** అన్నదానం మహాదానమని అమ్మవారి మండపం వద్ద అన్నదానం చేయడం పూర్వజన్మ సుకృతం అని భానూరి కృష్ణ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపం వద్ద ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని సమయానికి వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షి ంచారు.

### తలకొండపల్లిలో...

**తలకొండపల్లి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో గురు శుక్రవారాల్లో అశోక విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి దసరా ఉత్సవాల్లో భాగంగా గ్రామ ప్రజలందరికీ డప్పు వాయిదాలతో సాయంత్రం వేళ కొత్త దుస్తులు ధరించి జమ్మి చెట్టు వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం



కొందుర్గులో దసరా సంబురాలలో పాల్గొన్న భక్తులు



గ్రామస్తులందరితో సోదర భావంతో ఆలింగనం చేసుకొని గ్రామానికి మంచి జరగాలని ప్రతి ఒక్కరు సుఖశాంతాలతో ఉండాలంటూ కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



### దేవరయాంజాల్‌లో ....

**శామీర్‌పేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:** దేవరయాంజాల్‌లో శ్రీదుర్గామాత ఉత్సవాలు ఘనంగా జరిపి శుక్రవారం ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న దేవరయాంజాల్‌లో దసరా పండుగ సందర్భంగా దేవీశరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగ శ్రీదుర్గామాత విగ్రహాన్ని ఏర్పాటు చేసి భారీ ఎత్తున భక్తులు పాల్గొని పూజలు చేశారు. గ్రామ ప్రధాన వీధుల్లో శోభాయాత్రను నిర్వహించి ఆ తరువాత చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి,అల్వాల్ సొసైటీ డైరెక్టర్ నాలిక యాదగిరి, ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, గ్రామ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్, మాజీ కౌన్సిర్లు పి.నర్సింగ్‌రావుగౌడ్, బి.యాదమ్మనర్సింగ్‌రావు, నాయకులు ఆర్.భారతినాగరాజుగౌడ్, రామాలయం చైర్మన్ పి.లక్ష్మీనారాయణ, నాయకులు రఘువీర్‌గౌడ్, ప్రకాశ్‌గౌడ్, పి.నర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులు, భక్తులు, అదే విధంగ దుర్గా నవరాత్రి కమిటీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

### విజయదశమి పురస్కరించుకొని బుద్ధుని విగ్రహం బహూకరణ



తలకొండపల్లిలో బుద్ధుని విగ్రహం బహుకరిస్తున్న నాయకులు

**తలకొండపల్లి అక్టోబర్ 2, ప్రభాతవార్త:** తలకొండపల్లి మండల కేంద్రంలో అశోక విజయదశమి నీ పురస్కరించుకొని బౌద్ధధర్మ కార్యక్రమంలో భాగంగా బౌద్ధ దమ్మ ప్రచార కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా గౌతమ బుద్ధుని విగ్రహం ఏర్పాటు చేసి నిమజ్జనం చేయకుండా ఇతరులకు బహుకరించారు. గౌతమ బుద్ధుని సూక్తులు ఆచరణలు ప్రతి ఒక్కరూ గుర్తించాలనిఅందుకు అనుగుణంగా అందరికీ తెలిసే విధంగా అతని విగ్రహాలను బహుకరించినట్లు వారు తెలియజేశారు. రాబోయే రోజుల్లో ప్రపంచం మొత్తం బౌద్ధమతం వైపు పయనించే అవసరం ఉంటుందని అందుకు గౌతమ బుద్ధుని చూపులు ప్రతి ఒక్కరికి తెలియజేసేందుకు పనిచేస్తున్నట్లు ఈ సందర్భంగా వారు

## శ్రీదుర్గామాత విగ్రహం వద్ద లడ్డూ వేలం.. రూ. 1.5 లక్షలకు కైవసం



**శామీర్‌పేట, అక్టోబరు 3, ప్రభాతవార్త:** శామీర్‌పేటలోని శ్రీదుర్గామాత విగ్రహం వద్ద దసరా పండుగ రోజున లడ్డూకు వేలం నిర్వహించగా డిబి వెంకటేశ లక్షా50వేల రూపాయలకు దక్కించుకున్నారు. దసరా పండుగ రోజున శ్రీదుర్గామాత విగ్రహం వద్ద ఘనంగా పూజలు నిర్వహించారు. విజయదశమి పండుగను పురస్కరించుకుని భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహం వద్ద లడ్డూకు వేలం నిర్వహించగా శామీర్‌పేట గ్రామానికి చెందిన డిబి వెంకటేశ లక్షా50వేల రూపాయలకు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను ఘనంగా సన్మానించి అమ్మవారి ఆశీస్సులను అందజేసి లడ్డూను అందజేశారు. ముందుగా దసరా పండుగను పురస్కరించుకుని రామాలయం (హనుమాన్ ఆలయం)లో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించగా దీనిలో గ్రామ ప్రజలు పాల్గొని దసరా పండుగ శుభాకాంక్షలు తెలుపుకుని ఒకరినొకరు అలింగనం చేసుకున్నారు.ఆ తరువాత శ్రీదుర్గామాత అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి లడ్డూను మూడు సార్లు వేలం పాటలో దక్కించుకోవటం జరుగుతుందని డిబి వెంకటేశ అన్నారు. అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. శుక్రవారం శ్రీదుర్గామాత విగ్రహాన్ని ఘనంగా ఊరేగింపు నిర్వహించి చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదుర్గావిగ్నేశ్ అసోసిషియేషన్ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు స్థానికులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నేతను పరామర్శిస్తున్న నాయకులు

## కాంగ్రెస్ నేతకు పరామర్శ

**షాబాద్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అస్మాత్ పాషా యాక్సిడెంట్ అయిన సందర్భంగా ఆ పార్టీ నేతలు పరామర్శించారు. శుక్రవారం ఆయన నివాసానికి చేరుకొని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరమార్సించిన వారిలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, చల్లా మాధవరెడ్డి, ప్రజా చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు, షాబాద్ మండలం యూత్ నాయకులు తమ్మలి రమేష్, గోవర్ధన్ రెడ్డి, రామస్వామి, కిరణ్, తదితరులు ఉన్నారు.

## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. షాద్‌నగర్ నియోజకవర్గంలో నాలుగు, ఉమ్మడి మండలాలకు నాలుగు ఉచిత అంబులెన్సులు

## ప్రమాదంలో ఉన్న వారిని కాపాడడం మా బాధ్యత

**షాద్‌నగర్, అక్టోబర్ 03, ప్రభాతవార్త :** షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు ప్రమాదంలో ఉన్న వారికి వెంటనే వైద్య సాయం అందే విధంగా ఉచిత అంబులెన్స్ సేవలను శంషాబాద్ లింక్స్ ఆసుపత్రి యాజమాన్యం ఉచితంగా ఏర్పాటు చేసినట్లు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విజయదశమి సందర్భంగా ఈ నాలుగు అంబులెన్స్‌ను ఆయన ప్రారంభించారు. లిమ్స్ ఆసుపత్రి నిర్వాహకుడు రామరాజు ఈ అంబులెన్స్ లకు దాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాలుగు అంబులెన్స్‌ను పూజారి కార్యక్రమాలు రవి శర్మ ద్వారా నిర్వహించిన అనంతరం ఎమ్మెల్యే శంకర్ మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో ఏ మారుమూలన ప్రజలకు ఏ ఆరోగ్య కష్టం వచ్చినా వెంటనే అంబులెన్స్ వెళ్లి వారికి సేవలు అందించేలా వీటిని మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి అత్యాధునిక వసతులతో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటుందని, త్వరలో దీనిని అందుబాటులోకి తెస్తామని వెల్లడించారు. ఉమ్మడి మండలాలైన కొందుర్గు, జిల్లేడు చౌదరిగుడా, కొత్తూరు, నందిగామలకు కలిపి రెండు అంబులెన్సులు, ఫరూక్



అంబులెన్స్ సేవలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకం

నగర్, కేశంపేట మండలాలకు మరో రెండు అంబులెన్సులు అందుబాటులో ఉంటాయని వివరించారు. రూపాయి ఖర్చు లేకుండా పేదలను ఈ అంబులెన్స్ ద్వారా ఎక్కడికైనా సరే వైద్య సేవలను నిమిత్తం తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నిర్వాహకుడు రామరాజు మాట్లాడుతూ వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలన్న ఎమ్మెల్యే ఆలోచనలకు ఆకర్షితుడినై తన వంతు సహకారాన్ని అందించానని వెల్లడించారు.ముఖ్యంగా ప్రమాద సమయంలో బాధితులకు ప్రాణ రక్షణగా నిలిచేందుకు గోల్డెన్ అవర్స్ ఉంటాయని అలాంటి విలువైన సమయాన్ని వృధా చేయకుండా అంబులెన్స్ ద్వారా సరైన వైద్య చికిత్స అందే విధంగా ఈ అంబులెన్స్ ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు మొదటి నుండి తాను సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా కాకముందు కూడా ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న సమయంలో కూడా ఎంతో మంది నిరుపేదలకు తమ లిమ్స్ ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందించడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు సహకారం ఈ విధంగా వైద్యరూపంలో అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బ్సన్వ, చెంది తిరుపతి రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీం, ఖదీర్,సూర్య ప్రకాష్, ముబారక్ అలీ ఖాన్, జగదీష్, పెంటయ్య, అశోక్, రవికుమార్ ముదిరాజ్, రాజేందర్ రెడ్డి,మసూద్ ఖాన్,షఫీద్దీన్, జంగారి రవి, మాధవులు యాదవ్, బాల గంగాధర్ తిలిక్,గంగమోని సత్తయ్య, దిలీప్, అర్జున్ లక్ష్మణ్ కిషోర్ యాదవ్ మహేందర్, శేఖర్,మున్సిపల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.